


# WHAT DID CHRIST GIVE US?

*దేవుని పరిశుద్ధ నామమునకు మహిమ కలుగును గాక!*

ఈనాడు క్రైస్తవులపైన, సంఘాల పైన ఉన్న ఒకే ఒక్క నింద ఏంటంటే అమెరికా వాళ్ల డబ్బులు తీసుకొని మనం క్రైస్తవులుగా మారామని. మరి క్రైస్తవులందరు కోటీశ్వరులుగా ఉండాలిగా? లేదే! వాళ్లు అలా కక్కుర్తి పడి విదేశీయులందర్ని తీసుకువచ్చి వాళ్ల సంస్థల్లో చేర్చుకుంటున్నారు. వారు కోటిశ్వరులై పోతున్నారు.

మనం కూడా క్రీస్తు మనకు ఏం ఇచ్చాడో సరిగా చెప్పలేకపోతున్నందు వలననే ఇలాంటి నిందలు మోయాల్సి వస్తుంది. ఇవి జాగ్రత్తగా నేర్చుకొని, పొందుకొని, అనుభవపూర్వకంగా ప్రభువు నుంచి మనం ఏం పొందుకున్నమో లోకానికి చాటి చెబుదాం.

## 1. Gave His Life: *యేసు ప్రభువు నా కోసం ప్రాణం పెట్టారు:*

**యోహాను 10:11,15** నేను గొఱ్ఱెలకు మంచి కాపరిని; **మంచి కాపరి గొఱ్ఱెలకొరకు తన ప్రాణము పెట్టును.** తండ్రి నన్ను ఏలాగున ఎరుగునో నేను తండ్రిని ఏలాగు ఎరుగుదునో అలాగే నేను నా గొఱ్ఱెలను ఎరుగుదును, **నా గొఱ్ఱెలు నన్ను ఎరుగును. మరియు గొఱ్ఱెలకొరకు నా ప్రాణము పెట్టుచున్నాను.**

## 2. Gave His Blood : యేసు ప్రభువు నా కొరకు తన రక్తము ఇచ్చాడు

**అపొస్తలుల కార్యములు20:28** దేవుడు తన స్వరక్తమిచ్చి సంపాదించిన తన సంఘమును కాయుటకు పరిశుద్ధాత్మ మిమ్మును దేనియందు అధ్యక్షులనుగా ఉంచెనో ఆ యావత్తుమందను గూర్చియు మీ మట్టుకు మిమ్మును గూర్చియు జాగ్రత్తగా ఉండుడి.

## *3. Gave Himself: యేసు ప్రభువు నా కోసం తన్ను తాను అప్పగించుకున్నారు*

**గలతీ 2:20** నేను క్రీస్తుతో కూడ సిలువ వేయబడియున్నాను; ఇకను జీవించువాడను నేను కాను, క్రీస్తే నాయందు జీవించుచున్నాడు. నేనిప్పుడు శరీరమందు జీవించుచున్న జీవితము నన్ను ప్రేమించి, **నా కొరకు తన్నుతాను అప్పగించుకొనిన దేవుని కుమారునియందలి విశ్వాసము వలన జీవించుచున్నాను.**

## *4. Given His Spirit: యేసు ప్రభువు ఆయన స్వంత ఆత్మను నాకిచ్చారు.*

**1 యోహాను 3:24** **ఆయన మనకనుగ్రహించిన ఆత్మమూలముగా తెలిసికొనుచున్నాము.**




**5. His Words: యేసు ప్రభువు ఆయన మాటలను (వాక్యమును) నాకిచ్చారు.**

**యోహాను 17:14** **వారికి నీ వాక్యమిచ్చియున్నాను.** నేను లోకసంబంధిని కానట్టు వారును లోకసంబంధులు కారు గనుక లోకము వారిని ద్వేషించును.

**6. His Peace: యేసు ప్రభువు ఆయన శాంతి, సమాధానాన్ని నాకిచ్చారు.**

**యోహాను 14:27** **శాంతి( లేక,సమాధానము) మీకనుగ్రహించి వెళ్లుచున్నాను; నా శాంతినే(లేక,సమాధానము) మీ కనుగ్రహించుచున్నాను;** లోకమిచ్చునట్టుగా నేను మీ కనుగ్రహించుటలేదు; మీ హృదయమును కలవరపడనియ్యకుడి, వెరవనియ్యకుడి.

**7. His Example : యేసు ప్రభువు తన జీవితాన్ని నాకు మాదిరిగా ఇచ్చారు.**

**యోహాను 13:15** నేను మీకు చేసిన ప్రకారము మీరును చేయవలెనని **మీకు మాదిరిగా** ఈలాగు చేసితిని.

**8. His Glory: యేసు ప్రభువు ఆయన మహిమను నాకు ఇచ్చారు;**

**యోహాను 17:22** మనము ఏకమై యున్నలాగున, వారును ఏకమై యుండవలెనని నీవు నాకు అనుగ్రహించిన **మహిమను నేను వారికి ఇచ్చితిని.**

**9. His Eternal Life: యేసు ప్రభువు నాకు నిత్య జీవాన్ని**

**యోహాను 17:2** నీ కుమారుడు నిన్ను మహిమపరచునట్లు నీ కుమారుని మహిమ పరచుము. నీవు నీ కుమారునికిచ్చిన వారికందరికిని ఆయన **నిత్యజీవము అనుగ్రహించునట్లు** సర్వశరీరులమీదను

**10. His Throne యేసు ప్రభువు ఆయన సింహాసనాన్ని నాకు ఇచ్చారు.**

**ప్రకటన 3:21** నేను జయించి నా తండ్రితోకూడ ఆయన సింహాసనమునందు కూర్చుండి యున్న ప్రకారము జయించువానిని నాతోకూడ **నా సింహాసనమునందు కూర్చుండనిచ్చెదను.**

**11. His Authority: యేసు ప్రభువు శత్రువు బలమంతటి మీద నాకు అధికారం ఇచ్చారు.**

**లూకా 10:19** ఇదిగో పాము లను తేళ్లను త్రొక్కుటకును శత్రువు బలమంతటిమీదను **మీకు అధికారము అనుగ్రహించియున్నాను;** ఏదియు మీ కెంతమాత్రమును హానిచేయదు.